మే 04, 2002

## పరిశుభ్రమైన బ్యాంకు నోట్ల విధానం అమలులో రిజర్వుబ్యాంకు - మాసిన, శిథిలమైన నోట్ల ఏరివేతకు రిజర్వు బ్యాంకులో యాంత్రీకరణ

పరిశుద్ధమైన, చక్కని నోట్లను అందించడానికి రిజర్వు ్యాంకు పూర్తిగా అంకింతమైందని, ఈ జాతీయ లక్ష్య సాధనలో ్యాంకు తనకు గల అన్ని వనరులనూ పూర్తిగా వినియోగించుకుంటుందని రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ వేపా ామేశం అన్నారు. రిజర్వు బ్యాంకు న్యూఢిల్లీ ప్రాంతీయ ార్యాలయంలో, 'కరెన్సీ వెరిఫికేషన్ అండ్ నోట్ ప్రోసెసింగ్ సిస్టమ్' ఆవిష్కరణ సభలో పాల్గొన్న శ్రీ ఎస్.ఎస్. కోహిలి, సిఎండి, పంజాబ్ ేషనల్ బ్యాంకు, శ్రీ బిడి. నారంగ్, సిఎండి, ఒబిసి, శ్రీ నవీన్ కుమార్ ాయింట్ సెక్రటరీ, కరెన్సీ & కాయినేజ్, తదితర ప్రముఖ బ్యాంకుల ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ కామేశం ప్రసంగించారు. శిథిలమైన/మాసిన ోట్లను వేగంగా పరిశీలించి, తగిన రీతిలో తదుపరి చర్యలు తీసుకునే నిమిత్తం, రిజర్వు బ్యాంకు కార్యాలయాల్లో కరెన్సీ వెరిఫికేషన్ మరియు ప్రోసెసింగ్ యంత్రాలను నెలకొల్పడం జరిగింది. ఈవిధంగా యాంత్రీకరణ జరిగిన పది కార్యాలయాలలో న్యూఢిల్లీ కార్యాలయం ఒకటి.

ఈ కరెన్సీ వెరిఫికేషన్ అండ్ ప్రోసెసింగ్ సిస్టమ్ (సంక్షిప్తంగా

సివిపిఎస్) గంటకు 50,000-60,000 నోట్ల వరకు పరిశీలించే సామర్థ్యం కలిగి ఉంటుంది. దీనికి అనుసంధానంగా ఉండే - ష్రెడ్డింగ్-బ్రికెటింగ్ విధానం, మాసిన శిథిలమైన పనికిరాని నోట్లను ఆన్‌లైన్ పద్ధతిలో నాశనం చేయడం ద్వారా, మార్కెట్‌లో గల మాసిన చిరిగిన నోట్లను ఉపసంహరించుకొనేందుకు సహాయపడుతుంది. ఈ రకమైన ష్రెడ్డింగ్-బ్రికెటింగ్ విధానం, పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ఉండటమే కాకుండా, నోట్లను దగ్ధం చేయడం వల్ల కలిగే కాలుష్య నివారణకు దోహదపడుతుంది. శిథిలమైన/మాసిన నోట్లను ఈ యంత్రం చిన్నచిన్న ముక్కలుగా చేసి, ఉండలుగానూ కాగితపు ఇటుకల వలె మారుస్తుంది. ఈ కాగితపు ఇటుకలతో వివిధ కళాకృతుల్ని తయారుచేసి ఇండ్లలోనూ, కార్యాలయాల్లోనూ అలంకరణ సామగ్రిగా లేదా వాడుకోవచ్చు లేదా ఇది పరిశ్రమల్లో ఇంధనంగా కూడా ఉపయోగపడతుంది.

భారతీయ రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ బిమల్ జలాన్ 1999 జనవరి నెలలో బ్యాంకు యొక్క 'క్లీన్ నోట్ పాలసీ' గురించి ప్రస్తావించిన విషయం గుర్తుండే ఉంటుంది. చక్కని పరిశుభ్రమైన నోట్లను మార్కెట్లకు పంపిణీ చేయడం ఎంత ముఖ్యమో మాసిన, చిరిగిన నోట్లను ఉపసంహరించుకోవడం కూడా అంతే ముఖ్యమని క్లీన్ నోట్ పాలసీ అమలులో ఈ రెండు అంశాలు కీలకమైనవని గుర్తించడం జరిగింది. ఈ ఉభయ లక్ష్యాలను సాధించే దిశలో గత సంవత్సరం నుంచి బ్యాంకు తన కరెన్సీ నిర్వహణా విధానంలో అనేక మార్పుల్ని తీసుకొని వస్తోంది. తత్ఫలితంగానే కరెన్సీ నోట్ల పరిశీలన, తదనంతర ధ్వంసం వంటి పనుల నిర్వహణలో యాంత్రీకరణ,

ష్రెడ్డింగ్-బ్రికెటింగ్ పద్ధతులు వాడుకలోకి వచ్చాయి.

తొలిదశలో బ్యాంకు మొత్తం 22 సివిపిఎస్ యంత్రాలను 9 ఇష్యూ కార్యాలయాల్లో స్థాపించే నిమిత్తం కొనుగోలు చేసింది. బెంగుళూరు, బేలాపూర్, చండీగఢ్, హైదరాబాద్, జైపూర్, జమ్మూ, కాన్పూర్, న్యూఢిల్లీ, పాట్నా నగరాల్లో గల బ్యాంకు కార్యాలయాల్లో, ఈ యంత్రాలను రెండో దశలో నెలకొల్పడం జరుగుతుంది. ఈ యాంత్రీకరణతో బ్యాంకు యొక్క నోట్ల వెరిఫికేషన్-సామర్థ్యం గణనీయంగా పెరుగుతుంది. తత్ఫలితంగా మాసిన, పనికిరాని నోట్ల ఉపసంహరణ ప్రక్రియ కూడా మరింత వేగవంతమవుతుందని భావిస్తున్నారు. అదే సమయంలో, శిథిలమైన నోట్ల స్థానంలో, కొత్త నోట్లను ప్రవేశపెట్టడం జరుగుతుంది. దీనికోసం మరో రెండు నోట్ ప్రింటింగ్ ప్రెస్‌లను అదనంగా ఏర్పాటు చేయడం ద్వారా, కొత్త నోట్ల డిమాండును సమర్థవంతంగా తీర్చవచ్చును.

నోట్ల స్టేప్లింగ్‌పై నిషేధం, బ్యాంకులు మాసిన నోట్లను రిజర్వు బ్యాంకుకు తిరిగి చెల్లించేటపుడు స్టేప్లింగ్ లేకుండా తీసుకొని రమ్మని ఆదేశించడం, స్టేప్లింగ్‌కు బదులుగా రబ్బర్ బ్యాండ్లను వాడమని కోరడం. శుభ్రమైన కొత్త నోట్లను సరఫరా చేయడం వంటి చర్యలు కూడా క్లీన్ నోట్ పాలసీలోని అంశాలే. బ్యాంకు సందర్భానుసారంగా, మార్కెట్ల వద్ద మాసిన, శిథిలమైన నోట్లను ప్రజల నుండి సేకరించే ఏర్పాట్లను కూడా చేస్తోంది. వివిధ మధ్యస్థాయి నగరాలకు సంచార వాహనాల్లో, నాణేల సరఫరాను చేపట్టింది. ఈ చర్యలన్నిటి ఫలితంగా, మాసిన నోట్ల విషయంలో వచ్చే ఫిర్యాదుల సంఖ్య తగ్గడమే కాకుండా, కొత్త నోట్ల అందుబాటు కూడా గణనీయంగా

పెరిగింది.

అల్పనా కిల్లావాలా

జనరల్ మేనేజరు

పత్రికా ప్రకటన 2001-2002/1220.